## విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

మంచిర్యాల టౌన్, జూన్ 16 : విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి కంపెనీ పరిధిలోని ఎస్ఈ, డీఈలకు సూచించారు. కంపెనీ పరిధిలోని 16 సర్కిళ్ల ఎస్ఈలు, డీఈ (టెక్నికల్)తో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. విద్యుత్ విధులు జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్తంభాలు, తక్కువ ఎత్తులో ఉన్న డీటీఆర్ ప్లింత్‌లు, లైన్ క్రాసింగ్ డబుల్ ఫీడింగ్ వచ్చే వాటిని గుర్తించి, మార్చాలని సూచించారు. అందుకు తగ్గట్టుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వీటిపై రైతులు, వినియోగదారులు తమ పరిధిలోని సెక్షన్ ఆఫీసర్‌కు తెలియజేయాలన్నారు. అధికారులు సర్కిళ్ల పరిధిలో అప్రమతంగా ఉంటూ వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతీ సర్కిల్‌లోని డీఈ (టెక్నికల్ అధికారులు)ని సేఫ్టీ అధికారులుగా నియమించామని వెల్లడించారు. జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సబ్ డివిజన్, సెక్షన్ల వారీగా విద్యుత్ భద్రతపై సమావేశాలు నిర్వహించి, వినియోగదారులకు పూర్తి అవగాహన వచ్చేలా వివరించాలన్నారు. ప్రమాదాల నివారణకు ఫీల్డ్ సిబ్బంది నుంచి సీనియర్ అధికారుల వరకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించేందుకు అన్ని అంశాల్లో భద్రతకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి డైరెక్టర్లు బీ అశోక్ కుమార్, టీ మధుసూదన్, సీఈలు రాజుమోహన్, అశోక్, వెంకట రమణ, జీఎంలు ఉత్తమ్, సురేందర్, ఎస్ఈ, డీఈ(టెక్నికల్)లు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం అభినందనీయం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూన్ 16 : వెస్ట్ బెంగాల్‌లో మే 30 నుంచి జూన్ 1 వరకు జరిగిన సౌత్ ఆసియా క్రీడలో పాల్గొని బంగారు పతకం సాధించిన గెడం సుహాసిని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సోమవారం కలెక్టరేట్‌లో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. పీఈటీ రాకేశ్ ఉన్నారు.

## 18న క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు

చెన్నూర్, జూన్ 18 : తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు గాను ఈ నెల 18న చెన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో కొమ్మెర రాధాకృష్ణమూర్తి, మండల ఇన్‌చార్జి వ్యాయామ ఉపాధ్యాయుడు ఫణిరాజా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూళ్లలో నాల్గో తరగతిలో ప్రవేశాలకు ఉదయం 10 గంటల నుంచి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 2016, సెప్టెంబర్ 1 నుంచి 2017 సెప్టెంబర్ 31 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. tgss.telangana.gov.in websiteలో వివరాలు నమోదు చేసుకొని ప్రింట్ కాపీని తీసుకొని ఎంపిక పరీక్షకు హాజరుకావాలని సూచించారు.

వేమనపల్లి, జూన్ 16 : వేమనపల్లి జడ్పీఎస్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో మండలస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో శ్రీధర్‌రెడ్డి, ఇన్‌చార్జి వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లేశ్ తెలిపారు. ఉదయం 10 గంటల్లోగా విద్యార్థులు హాజరవ్వాలని సూచించారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకున్న ప్రింట్ కాపీని తీసుకురావాలని తెలిపారు.

మందమర్రి రూరల్, జూన్ 16 : మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎంపిక పోటీలు ఉంటాయని ఎంఈవో దత్తుమూర్తి తెలిపారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఉండాలని సూచించారు. మూడో తరగతి పూర్తిచేసిన విద్యార్థుత ప్రోగ్రెస్ రిపోర్టు, జనన, ఆధార్, కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరవ్వాలని తెలిపారు.

కాసిపేట, జూన్ 16 : కాసిపేట జడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి తెలిపారు. వివరాలకు మండల ఇన్‌చారి, పీడీ బీ రాజన్న 94415 94878 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

తాండూర్, జూన్ 16 : తంగళ్లపల్లి జడ్పీహెచ్ఎస్‌లో మండలస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో ఎస్ మల్లేశం తెలిపారు. విద్యార్థులు ఉదయం 9:30 గంటల్లోగా హాజరుకావాలని సూచించారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలి

బెల్లంపల్లి, జూన్ 16 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ కేంద్రం కన్నాల శివారులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రెండేండ్లుగా కొన్ని వందల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. వానకు తడిసి, ఎండకు ఎండుతూ పెచ్చులు ఊడిపోతున్నా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. గుంట స్థలం లేని నిరుపేదలు బెల్లంపల్లి పట్టణంలో చాలా మంది ఉన్నారని, వారిని గుర్తించి వెంటనే ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## మహాసభ విజయవంతం చేయాలి

కెరమెరి, జూన్ 16 : జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) వాంకిడి ప్రాజెక్టు 2వ మహాసభలు కెరమెరి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా గౌరవాధ్యక్షురాలు ఉమాదేవి సీఐటీయూ మండల కన్వీనర్ కుటికెల ఆనంద్‌రావు. వీణ, కవిత, రాధ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## నాల్గో విడుత 'భరోసా'ఇస్తామనడం హాస్యాస్పదం

కాగజ్‌నగర్, జూన్ 16: కాంగ్రెస్ మూడు విడుతల రైతుభరోసా ఎగ్గొట్టి నాల్గోవిడుత ఇస్తామనడం హాస్యాస్పదమని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు ధ్వజమెత్తారు. రైతుభరోసా విడుదలపై ఆయన స్పందిస్తూ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పాలనను రైతులు, ప్రజలు గమనిస్తున్నారన్నారు. స్థానికల ఎన్నికల నేపథ్యంలో లబ్ధి పొందాలని ఉద్దేశంతోనే నాలుగో విడుత రైతుభరోసా విడుదల చేయనున్నట్లు ఆరోపించారు. రైతులు ఈ విషయాన్ని గమనించి రైతు వేదికల్లో అధికారులు, నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. బీజేపీ శాసనసభా పక్షం తరపున రైతుభరోసా విడుదల కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.

**జీవో 49 వెంటనే రద్దు చేయాలి**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూన్ 16: జిల్లాను టైగర్ కన్సర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 49ను వెంటనే రద్దు చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు డిమాండ్ చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగేలా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ధోనీ శ్రీశైలంతో కలిసి కలెక్టరేట్‌ఎదుట ఎదుట జీవో 49 ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను కలిసి వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ప్రహ్లాద్, మురళి, వెంకన్న, జయరాజ్, శంకర్ తదితరులు ఉన్నారు.

## చర్యలు తీసుకోవాలి

దండేపల్లి, జూన్ 16 : దళితుడి ఆలయ ప్రవేశంపై అవమానకరంగా మాట్లాడిన ఓ కుల సంఘం నాయకుడిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండల కేంద్రంలోని శివభక్త మార్కండేయ ఆలయాన్ని ఇటీవల లింగాపూర్ గ్రామం దళితవర్గానికి చెందిన ఉపారపు నర్సయ్య దర్శించుకున్నాడని తెలిపారు. అతడిని ఎందుకు అనుమతించారని పూజారి వెంకటేశ్వర్లును ఓ కుల సంఘం నాయకుడు ప్రశ్నించాడని, చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు అంజన్న, బాపు, నరేశ్, సత్యం, నవీన్ పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన కలిగిఉండాలి

కౌటాల, జూన్ 16: ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ విజయ్ పేర్కొన్నారు. సోమవారం నాగేపల్లిలో కౌటాల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చన్నారు. వెంటనే 108అంబులెన్స్‌కు సమాచారమిచ్చి.. వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తే నిండు జీవితాన్ని కాపాడిన వాళ్లమవుతామని చెప్పారు.

# పీఆర్పీ వెంటనే చెల్లించాలి

- సింగరేణి వ్యాప్తంగా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన
- సీఎండీకి ఏరియాల జీఎంల ద్వారా వినతులు



మందమర్రి : జీఎం దేవేందర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు



రెబ్బెన : బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డికి..

మందమర్రి, జూన్ 16 : సింగరేణి అధికారులకు రావాల్సిన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ) వెంటనే చెల్లించాలని కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్(సీఎంవోఏ) అధ్యక్షుడు ఎస్ రమేశ్ డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి సీఎండీ బలరాంకు మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ ద్వారా వినతి పత్రం సమర్పించా రు. అంతకుముందు కార్యాలయ ఆవరణలో పీఆర్పీ చెల్లింపులో జాప్యానికి వ్యతిరేకంగా అధికారులు నిరసన తెలిపారు. అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి పీఆర్పీ చెల్లింపులో జాప్యం జరుగడంపై అధికారులు అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ఈ విషయంపై గతంలో పలుమార్లు వినతి పత్రాలను సమర్పించినా ప్రయోజనం చేకూరలేదన్నారు. అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు డీ నాగవర్ధన్, ఆర్ నరేశ్, సంయుక్త కార్యదర్శులు కే రవి, వీ సంతోష్, ఎస్వోటూ జీఎం విజయ్ ప్రసాద్, పీవో మల్లయ్య, ఎస్కే పీవో ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

జైపూర్, జూన్ 16 : పీఆర్పీ వెంటనే చెల్లించాలని అధికారుల సంఘం బ్రాంచ్ అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ పేర్కొన్నారు. అధికారులంతా సీఎండీ బలరాంకు రాసిన వినతిపత్రాన్ని డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబుకు అందజేశారు. జూన్ 22లోగా పీఆర్పీ బకాయిలు చెల్లించాలన్నారు. కోల్ ఇండియా యాజమాన్యం 2022-23 పీఆర్పీ బకాయిలు, 2023-24 బకాయిలను 25న చెల్లించబోతున్నట్లు తెలిపారు. సింగరేణిలో కూడా చెల్లించాలని ఇటీవల హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు గుర్తుచేశారు. సమస్యలపై యాజమాన్యం స్పందించకపోతే 24న నల్లబ్యాడ్జీలు ధరించి నిరసర, జూలై 1 నుంచి నిరవధిక దీక్షలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం సివిల్ అజాజుల్లాఖాన్, డీజీఎం ఏయూజీ లక్ష్మణ్, సీఎంవోఏఐ సెక్రటరీ సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షుడు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, జూన్ 17 : శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్‌కు సీఎంవోఏఐ ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారుల సమస్యల వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా సీఎంవోఏఐ అధికారులు ఏవీ రెడ్డి, ఏజెంట్లు రాజేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, జూన్ 16 : పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ ఇప్పించాలని కోరుతూ బెల్లంపల్లి ఏరియా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంవోఏఐ) కార్యవర్గం ఆధ్వర్యంలో జీఎం విజయభాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందించినట్లు సీఎంవోఏఐ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 24లోగా పీఆర్పీ అందించకపోతే నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇక్కడ అధికారుల సంఘం నాయకులు ఎం రమేశ్, ఎం మధుకుమార్, ఉజ్వల్‌కుమార్‌బెహరా, ఎం రవికుమార్, ఎం మురళీమోహన్, తదితరులు ఉన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

శ్రీరాంపూర్/మందమర్రి/బెల్లంపల్లి/రెబ్బెన, జూన్ 16 : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ఉద్యోగులకు తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం యోగాసనాలు వేసి, మాట్లాడారు. 2025 సంవత్సర యోగా థీమ్ 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగ' నినాదంగా ప్రకటించారని చెప్పారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. డీజీఎం ఐఈడీ రాజన్న, ఇన్‌చార్జి డీవైజీఎం రాజేశ్వర్, స్టాటా కంట్రోల్ అధికారులు కే శ్రీధర్, అమర్‌నాథ్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ హనుమాన్‌గౌడ్, డీవైపీఎం దేవేందర్‌రెడ్డి, సీనియర్ పీవో కాంతారావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శేషుకుమారి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రవి, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, యోగా గురువులు సాంబయ్య, అధికారులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీపై అధికారులు, ఉద్యోగులు యోగాసనాలు వేశారు. మేనేజర్ ఐ శ్రీనివాస్ యోగా కార్యక్రమాన్ని ప్రారంభించి ఉద్యోగులతో యోగాసనాలు వేశారు. ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, చర్చల ప్రతినిధి చంద్రమోహన్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్, సీనియర్ పీవో శంకర్, ఓంకారి బాపు పాల్గొన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో జీఎం దేవేందర్ ప్రారంభించారు. ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు సీవీ రమణ, డీజీఎం సివిల్ రాము, ఐఈడీ ఎస్ఈ(ఐఈ) కే కిరణ్ కుమార్, డీవైపీఎం ఆసీఫ్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఐటీ డిప్యూటీ మేనేజర్ రవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శాంతిఖని గని ఆవరణలో డిప్యూటీ సూపరింటెండెంట్ కారంపూడి శ్రీనివాస్ ప్రారంభించారు. మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, అధికారులు, యూనియన్ నాయకులు, కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు. బెల్లంపల్లి ఏరియా ఖైర్‌గూడ ఓసీపీ, గోలేటి సీహెచ్‌పీ, ఏరియా స్టోర్స్, ఏరియా వర్క్‌షాప్, ఏరియా దవాఖా, గోలేటి జీఎం కార్యాలయాల్లో యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్‌రెడ్డి, యోగా శిక్షకులు రాజలింగు, రాజ్యలక్ష్మి, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఏరియా ఇంజినీర్ రామనాథం, సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, అధికారుల సంఘం నాయకుడు ఉజ్వల్‌కుమార్‌బెహరా, సీనీయర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

## ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

నస్పూర్, జూన్ 16 : ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

మందమర్రిరూరల్, జూన్ 16 : మందమర్రి మండలంలో గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టాలని కోరుతూ స్థానిక నాయకుడు వంజరి వెంకటేశ్ కలెక్టరేట్‌లో ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. వెంకటాపూర్ పంచాయతీ పరిధిలో గుడుంబా విక్రయాలను అరికట్టాలని కోరారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూన్ 16 : కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టరేట్‌లో ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయడంపై పలు సూచనలు చేశారు. 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించామని, ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆదేశించారు.

## భూ సమస్య పరిష్కరించాలి

హాజీపూర్, జూన్ 16 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల శివారు సర్వే నంబర్ 290లో భూ సమస్య పరిష్కరించాలని, ఇటీవల చేసిన భూ సర్వే వివరాల పత్రాలను ఇవ్వాలని కోరుతూ భూ బాధితులు సోమవారం మంచిర్యాల తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. 20 ఏండ్ల కింద గర్మిళ్ల శివారులోని సర్వే నంబర్ 290లో 21 ప్లాట్లను 21 మంది కొనుగోలు చేశామన్నారు. ఈ ప్లాట్లలోని 1.25 ఎకరాల భూమిని ముదాం శ్రీనివాస్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆరోపించారు. దానిని వెంటనే రద్దు చేయాలన్నారు. గత ఏప్రిల్ 17న మోకా పైకి డీఐ, ఎంసీ, ఆర్ఐలు వచ్చి సర్వే చేసిన పత్రాలను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కబ్జా నుంచి తమ భూమిని అప్పగించాలని కోరారు. సమస్య పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామన్నారు. రంజిత్ రెడ్డి, బద్రి శ్రీనివాస్, కొత్తపల్లి సుమన్, మల్లారెడ్డి తదితరులున్నారు.

## పగ్గుబాయి రేషన్ బియ్యం మాయం

కెరమెరి, జూన్ 16: జోడేఘాట్ (కొలాంగూడ) గ్రామానికి చెందిన కుమ్రం పగ్గు బాయి పాట్నాపూర్‌లోని రేషన్ షాపునకు బియ్యం తీసుకునేందుకు వెళ్లగా, జాబితాలో పేరు లేదని చెప్పడంతో ఖంగుతిన్నది. కొలాం తెగకు చెందిన తనకు రేషన్ కార్డు (369210055507) ఉన్నదని, చెప్పినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రతినెలా పాట్నాపూర్ రేషన్‌షాపులో బియ్యం తీసుకుంటున్నాని, బియ్యం రాలేదని నిర్వాహకులు చెప్పడం విడ్డురంగా ఉందని వాపోయింది. ఈ సారి మూడు నెలల బియ్యం (108కిలోలు) ఇవ్వకపోవడంతో షాపు నుంచి నిరాశతో వెనుతిరిగి వెళ్లిపోయింది. న్యాయం చేయాలని కోరుతున్నది.

## ఎస్పీని కలిసిన కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూన్ 16: కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పాటిల్ కాంతిలాల్ సుభాష్‌ను సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని శాంతి భద్రతలపై ఇద్దరు చర్చించారు.

## కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

రెబ్బెన, జూన్ 16: కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం పెద్దపీట వేస్తున్నదని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏరియాలోని గోలేటి టౌన్‌షిప్ ఫిల్టర్ బెడ్ సమీపంలో మంచినీటి సరఫరా కోసం నూతనంగా ఐదు బోర్లు వేసి మంచినీటి సరఫరా కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇక్కడ ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం ఉమాకాంత్, అధికారుల సంఘం ఏరియా నాయకుడు ఉజ్వల్‌కుమార్ బెహరా, డీజీఎం(సివిల్) మదీనపాషా, డీజీఎం(వర్క్‌షాప్) కృష్ణమూర్తి, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా, పర్చేస్ అధికారి రవికుమార్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

## పోల్‌టాక్స్ విధానం రద్దు చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూన్ 16: నూతనంగా అమలు చేస్తున్న పోల్ టాక్స్ విధానాన్ని రద్దు చేయాలని కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్ల జేఏసీ ముఖ్య సలహాదారుడు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేశ్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. జేఏసీ సలహాదారుడు మనోహర్, జేఏసీ కన్వీనర్ సాజిద్, కో కన్వీనర్ జుంగోని అశోక్‌గౌడ్, సభ్యులు చారి, దాసరి రాజు, సత్యం పాల్గొన్నారు.

## కల్వర్టుకు మరమ్మతులు చేయాలి



జన్నారం పుట్టిగూడ వద్ద కోతకు గురైన కల్వర్టు

జన్నారం, జూన్ 16 : మండలంలోని పొనకల్ నుంచి బాదంపెల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై కల్వర్టు.. రెండేళ్ల క్రితం క్రితం కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైంది. దీంతో ప్రమాదకరంగా మారింది. అటుగా వెళ్లే వాహనదారులు.. రాత్రి వేళల్లో తరుచూ ప్రమాదలకు గురవుతున్నారు. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపాలని పుట్టిగూడ, బాదంపెల్లి గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సర్టిఫికెట్లు ఇప్పించాలి

నస్పూర్, జూన్ 16 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల ప్రతిభ జూనియర్ కళాశాల సిబ్బంది తమకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని, ఇబ్బందులకు గురిచేస్తున్నారని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి డీఐఈవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ప్రతిభ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశామని, సర్టిఫికెట్ల కోసం కళాశాలకు వెళితే తాళం వేసి ఉందన్నారు. లోపలికి ఎవరూ రావద్దని, వస్తే కేసులు నమోదు చేస్తామని బోర్డు రాసిపెట్టారని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాన్ని ఫోన్‌లో సంప్రదిస్తే ఫోన్‌లు కలువడం లేదని, తమకు సర్టిఫికెట్లు ఇప్పించాలని, లేకపోతే ఉన్నత చదువులు చదివేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని కోరారు. విద్యార్థి సంఘాల నాయకులు చేరాల వంశీ, పూరెళ్ల నితీశ్, విద్యార్థులు గాయత్రి, అభిజ్ఞ, దివ్య, మాధురి, అక్షయ, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఉపాధ్యాయుడి కోసం వినతి

భీమిని, జూన్ 16 : వెంకటాపూర్ బొడ్డుగూడ పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులకు విద్య అందడం లేదని గ్రామస్తులు సోమవారం ఎంఈవో కృష్ణమూర్తికి వినతి పత్రం అందించారు. 5వ తరగతి వరకు సుమారు 28 మంది ఉన్నారని, అందరికీ ఒకే ఉపాధ్యాయుడు బోధించడంతో సరిగా చదువుకోలేకపోతున్నారన్నారు. మరో ఉపాధ్యాయుడిని నియమించాలని, పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తామని పేర్కొన్నారు. గ్రామస్తులు గణేశ్, తిరుపతి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల బహిష్కరణ

లక్షెట్టిపేట, జూన్ 16 : పట్టణంలోని కోర్ట్ ఆవరణలో సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్ న్యాయవాది పీ నారాయణ కిడ్నాప్, అలాగే శాలేష్ అనే న్యాయవాదిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, జనరల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్, కిరణ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, సురేందర్, సత్యనారాయణ, రెహమతుల్లా, ప్రకాశం, సత్య గౌడ్, నళినీకాంత్, పద్మ, గణేశ్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి భరోసా

కాసిపేట, జూన్ 16 : తోటి స్నేహితుడు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు పదో తరగతి స్నేహితులు. కాసిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 2005 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన గోపె సందీప్ కుమార్ నెల క్రితం మృతి చెందాడు. దీంతో తన పదో తరగతి స్నేహితులు జమ చేసిన రూ.20వేలను సందీప్ కూతురు పేరిట సుఖన్య సమృద్ధి యోజన ఖాతాలో జమ చేశారు. హెచ్ఎం సాంబమూర్తి చేతుల మీదుగా ఖాతాను అందించారు.

## ఉత్తమ ఫలితాలు అభినందనీయం

బెల్లంపల్లి, జూన్ 16 : బెల్లంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఈ విద్యాసంవత్సరంలో మంచిర్యాల జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కటకం అంజయ్యా తెలిపారు. కళాశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫలితాలు సాధించినందుకు అభినందిస్తూ తయారు చేసిన వాల్‌పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. గతేడాది జిల్లాలోనే అత్యధిక అడ్మిషన్లు చేసి న కళాశాల ఈ ఏడాదీ అదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు. ప్రిన్సిపాల్ అంజయ్య, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సేవ అందరి బాధ్యత

దహెగాం, జూన్ 16: సామాజిక సేవ అందరి బాధ్యత అని సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కాగజనగర్ డీఎస్పీ రామానుజం పర్యవేక్షణలో రూరల్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ విక్రమ్ ఎక్సవేటర్, 20 ట్రాక్టర్లతో ద్వారా సోమవారం పెంచికల్‌పేట్ ఎక్స్‌రోడ్ నుంచి దహెగాం వరకు రోడ్డు మరమ్మతులు చేయించారు. పోలీసులు మీ కోసం కార్యక్రమం లో భాగంగా ప్రజల సౌకర్యార్థం గుంతలమయమైన రోడ్డు కు మరమ్మతులు చేయించామన్నారు. ఏఎస్ఐ ప్రకాశ్, హెడ్‌కానిస్టేబుల్ ఉత్తమ్ పాల్గొన్నారు.

## బదిలీ అధికారులకు సన్మానం

శ్రీరాంపూర్, జూన్ 16 : శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వచ్చిన ముగ్గురు అధికారులను సోమవారం సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకులు ఘణంగా సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏరియా సేఫ్టీ ఆఫీసర్ విజయ్ కుమార్, ఐఈడీ (డీజీఎం) రాజన్న, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ నుంచి ఎంవీటీసీకి బదిలీపై వచ్చిన కమ్రుద్దీన్‌ను వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి బద్రి బుచ్చయ్య, సహాయ కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగల కుమారస్వామి, సంయుక్త కార్యదర్శి గొల్ల మహేందర్, పిట్ కార్యదర్శి మహేశ్, నాయకులు కన్నం సాంబయ్య, గొల్లపల్లి రామచందర్, సందీప్, బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

బెల్లంపల్లి, జూన్ 16 : బెల్లంపల్లి పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. వంద రోజుల ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో కమిషనర్ పర్యటించారు. పారిశుధ్య కార్యక్రమాలను దగ్గరుండి పరిశీలించారు. తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని బస్తీ ప్రజలను అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ఆపాలి

లక్షెట్టిపేట, జూన్ 16 : ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలని, మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతిచర్చలు జరుపాలని శాంతి చర్చల కమిటీ నాయకులు సోమవారం పోస్టర్లు విడుదల చేశారు. స్థానిక విశ్రాంతి భవనంలో మాట్లాడారు. ఇందిరా పార్క్ హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దొండ ప్రభాకర్, ఆరిఫ్, ప్రకాశం, కళ్యాణం రవి, చిన్న రమేశ్, మడిపెల్లి స్వామి, రాజు, అమీర్, రామలింగు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల విడుదల

నస్పూర్, జూన్ 16 : ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. జిల్లాలో సెకండియర్ విద్యార్థులు 2,098 మంది పరీక్షలు రాయగా, 1,268 ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్‌లో 3,519 మంది పరీక్ష రాయగా, 2,431 మంది ఉత్తీర్ణత సాధించారు.

## నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

వాంకిడి, జూన్ 16: ద్విచక్ర వాహనంలో అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి విత్తనాలను సోమవారం పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలం బంబార గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ వైపు బైక్‌పై అనుమానాస్పదంగా వస్తున్న మహారాష్ట్రలోని రాజురా తాలుక సుకడ్‌పల్లికి చెందిన మాడావి మోతీరాం బైక్‌ను తనిఖీ చేయగా, ఐదు కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుడ్డాయని తెలిపారు. మండల వ్యవసాయశాఖ అధికారి పర్యవేక్షణలో పంచనామా నిర్వహించామన్నారు. విత్తనాల విలువ సుమారు రూ.15వేలు ఉంటుందని, నిందితుడిని అదుపులో తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇక్కడ ఏఎస్ఐ పోశెట్టి, సిబ్బంది ఉన్నారు.

## ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

సీసీసీ నస్పూర్, జూన్ 16 : పరీక్షల్లో ఫెయిల్ అయ్యాననే మనస్థాపంతో ఇంటర్ విద్యార్థిని కోటోజి అక్షయ(16) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సీసీసీ నస్పూర్ ఎస్ఐ ఉపేందర్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నస్పూర్ పట్టణంలోని జయశంకర్ కాలనీకి చెందిన కోటోజి కృష్ణ-ప్రమీల దంపతులకు ఇద్దరు బిడ్డలు అమూల్య, అక్షయ. పెద్ద కూతురు హైదరాబాద్‌లో డిగ్రీ చదువుకుంటుండగా, చిన్న కూతురు అక్షయ స్థానిక కేజీబీవీలో ఇంటర్(ఎంపీసీ) చదివింది. సెకండియర్ మ్యాథ్స్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో మళ్లీ సంప్లమెంటరీ పరీక్ష రాసింది. సోమవారం వచ్చిన ఫలితాల్లో కూడా ఫెయిల్ అయ్యింది. దీంతో మనస్థాపానికి గురై, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నది. మధ్యాహ్నం ఫలితాలు వచ్చిన తర్వాత కేజీబీవీ నుంచి ఉపాధ్యాయురాలు.. తల్లి ప్రమీలకు ఫోన్ చేసి చెప్పింది. వెంటనే ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న అక్షయకు కాల్ చేయడంతో లిఫ్ట్ చేయలేదు. తల్లికి అనుమానం వచ్చి, భర్తకు ఫోన్ చేసి విషయం చెప్పింది. ఆయన ఇంటికి వెళ్లి చూసేసరికి ఉరేసుకొని కనిపించింది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా, మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే అక్షయ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లి ప్రమీల ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుండగా, తండ్రి సీసీసీ కార్నర్ సమీపంలో కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వృద్ధుడి ఆత్మహత్య

తిర్యాణి, జూన్ 16: మొర్రిగూడ గ్రామానికి చెందిన కుద్మెత దాదాజీ(58) కొన్నేళ్లుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నాడు. పలు దవాఖానల్లో చికిత్స చేయించుకున్నా తగ్గడం లేదు. ఈ క్రమంలో బాధ భరించలేక సోమవారం ఉదయం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దాదాజీ భార్య సక్కుబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## ఇద్దరి రిమాండ్

దండేపల్లి, జూన్16 : దండేపల్లి మండలం కొండాపూర్‌లో జరిగిన దాడి ఘటనకు సంబంధించి అదే గ్రామానికి చెందిన భారతరపు కుమారస్వామి, లింగయ్యను సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తహసినుద్దీన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. భారతరపు సత్తవ్వకు చెందిన భూమిలోకి కుమారస్వామి, లింగయ్య అక్రమంగా వెళ్లి దున్నుతున్నారు. అడ్డు వెళ్లిన్న సత్తవ్వను అసభ్యపదజాలంతో దూషించడంతో పాటు, ఆమెపై దాడికి పాల్పడ్డారు. దీంతో వారిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇకముందు భూ తగాదాల విషయాల్లో దాడులకు పాల్పడితే ఎంతటి వారైనా చట్ట రీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

కాసిపేట, జూన్ 16 : కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లిష్ అధ్యాపక పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఇంగ్లిష్ మీడియ బోధనకు ఆసక్తి గలవారు 17వ తేదీ మంగళవారం సాయంత్రం 4గంటల్లోగా అర్హత గల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. వేతనం నెలకు రూ.18,200 ఉంటుందని పేర్కొన్నారు.

నస్పూర్, జూన్ 16 : మంచిర్యాలలోని రాజీవ్‌నగర్‌లో గల మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న పీజీటీ(బోటనీ) పోస్టుకు గంటల ప్రతిపాదికన పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 20న మోడల్ స్కూల్‌లో డెమో ఉంటుందని పేర్కొన్నారు. నెలకు రూ.18,200 వేతనం ఉంటుందని, మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

## సంత్ కబీర్‌దాస్ అవార్డు గ్రహీతకు సన్మానం

వాంకిడి, జూన్ 16: సంత్ కబీర్‌దాస్ జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా మహోర్కర్ అశోక్‌ను వాంకిడి (ఎమ్మార్పీఎస్) మాదిగ దండోరా, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరపున సోమవారం సన్మానించారు. ఇక్కడ వడ్లూరి రాజేశ్‌మాదిగ, ఎంప్లా యీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్లూరి ప్రభాకర్, ఇగూరపు రాజయ్య, ఇప్ప సాయి, దొబ్బల కార్తీక్, జాన్, బోమెన వెంకటి, ఉప్రే జయరాం, ఉప్రే దుర్గాజీ, ఉప్రే విజయ్ కుమార్, చునార్కార్ విఠల్, ఉప్రే రాజేశ్వర్, సన్మాన గ్రహీత మహోర్కర్ అశోక్, తదితరులు ఉన్నారు.

## మునీర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

మందమర్రి, జూన్ 16 : భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజా, కార్మిక హక్కుల కోసం పోరాడిన దివంగత సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుడు ఎండీ మునీర్ విగ్రహాన్ని సింగరేణిలో ఏర్పాటు చేయాలని మందమర్రి రివల్యూషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అనిల్ భగత్, ఉపాధ్యక్షుడు అక్బర్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఎండీ ఎన్ బలరాంను సోమవారం కలిసి, వినతి పత్రం సమర్పించారు. యేటా గని కార్మికులకు అందిస్తున్న అవార్డులు, సింగరేణి ప్రాంతంలో పనిచేస్తున్న పాత్రికేయులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రవీణ్, సాయి, దీపక్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ 5వ మండల మహాసభ

కాసిపేట, జూన్ 16 : సోమగూడెం మినీ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ 5వ మండల మహాసభ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యుడు రేగుంట చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దుర్గం పోశం జెండాను, దాగం రాజలింగం అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా, 21 కౌన్సిల్ సభ్యులు, 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యదర్శిగా దాగం మల్లేశ్, సహాయ కార్యదర్శులుగా గట్టు సర్వేశం, దుర్గం సుధాకర్, కోశాధికారిగా పులి శంకర్ ఎన్నుకున్నారు. బొంతల లక్ష్మీ నారాయణ, దాడి గట్టయ్య, కుర్సింగ హన్మంతు, దాగం రాజలింగు, గోలేటి రాజ్ కుమార్, గోదార్ల లింగమూర్తి, కోవ లింగు, వెంకటేశ్, బండారి సత్తయ్య, గంగాధరి రాజన్న, రామ టెంకి విజయ, ఐత మల్లేశ్వరి పాల్గొన్నారు.